# ధర్మసాధని

[బ్రాహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౧. సంచిక ౨౩. | కాకినాడ:—శనివారము, అక్టోబరు, ౨౯, ౧౯౨౧. | చందా సం॥ రు ౩. విడిసంచిక అ ౧.

## ఓమ్.

## ఎటుల గొలుతు ?

—:o:o:—

అనుదినంబున నేను ఆశ్రితుండగు నిన్ను
కరయుగళంబులు కడుప్రేమ జోడించి
జీవితేశుండగు నీదు సన్నిధి జేరి
భువన నాయక యని పలుమారు వేడనా ?
అతి విశాలంబగు నాకాశ తలమున
నిర్జన ప్రదేశముల విపులమౌ రీతిని
నమ్రము హృదయముతోడ నయనధారల తోడ
పుణ్యాప్తి సారమని బ్రతిమాలి వేడనా ?
చిత్ర బాహుళ్యంబగు భువనయంబున నిన్ను
కార్యపర తంత్రులై కాలంబు గడపెడి
వారి మధ్యను నుండి వారి కష్టములను
నావిగా వరియింప నిన్ను నే వేడనా;
నా కార్యములు ముగియ నిశ్శబ్దమున నిన్ను
నేకాంత మందున నిర్మల భక్తితో
రాజ రాజేశ్వర రక్షింప రమ్మని
నీ యెదుట నిలుచుండి నిత్యంబు వేడనా ?
అన్ని లోకములందు అన్ని కాలములందు
ఏ స్థితి యందైన నెపుడు బిలచిన గాని
ప్రేమతో బల్కెడి ప్రాణనాథుని నిన్ను
నిమిషంబు విడనాడి మఱువంగ నేర్తునా ?

ఇ. సు. కృ.

(Adapted from the Dr. Rabindranath Tagore's Gitanjali.)

---

## ధర్మసాధన.

—:o:—

మనశక్తి మితము. మనకు తెలిసినది కొంతమే. తెలియనిది యెంతయో యుండును. మనము చేయునది కొంచెమే. చేయనిది చాల యుండును. తెలిసినది తెలియునని, చేయునది చేయుచున్నానని చెప్పి ఆత్మానందము పొందుటలో, ఇతరుల కుద్బోధనము, ప్రోత్సాహము కలిగించుటలో దోషము లేదు. తెలియని విషయములలోను, అనుభవము లేని కార్యములలోను ప్రసక్తి కలిగించుకొని యుపదేశములు చేయుట ఆత్మవంచనము, పరవంచనము. తనకు వృద్ధిజెందుట కవకాశము లేక అధోగతి సంప్రాప్త మగును. ఇతరులు మోసపోయి వెంట నడచి తునకు ఆశాభంగము నొందుదురు. చీకటిలో ముందు పోవువాడు, వాని వెంట నరుగువారు అందరును కలసి గోతిలో పడుదురు.

* * *

చీకటి యని ఆ దరికి పోకుండుట, ఎత్తని పర్వత మెక్కకుండుట, అగాధమని సముద్రము దాటకుండుట మానవ ప్రకృతిలో గాన బడదు. అంధకారము భేదించుటకు, పర్వతము నధిరోహించుటకు, సముద్రము లంఘించుటకు మానవునియందు శక్తి గలదు. బాలుడు ఏవో పనులు చేయుటకు నిరంతరోత్సాహము చూపును. ఆ పనులు మొదట నెట్టివైనను, కాలక్రమమున మంచివిగ పరిణమించును. నూతన విషయముల తెలిసికొనుటకు, నూతన కార్యముల చేయుటకు ఎట్టి భయము, సంశయము లేక మానవుడు తాను ముందుగ పూన వలయును.

సత్యమేవ జయతే

ధర్మసాధని

శనివారము, అక్టోబరు, ౨౯, ౧౯౨౧.

## ధర్మము.

—o:o:o—

మహాత్మా గాంధి తన మతమును సనాతన హిందూధర్మము పేరిట పిలుచుకొనెను. అది తనచే క్రొత్తగ సృష్టింపబడినది గాక, చిరకాలము నుండి హిందూదేశమున వర్థిల్లుచు వచ్చి తన్ను తనకె బద్ధునిగ జేసికొనెనని చెప్పెను. ధర్మము ఈశ్వరునుండి ప్రకాశించును. ఈశ్వరుడు శాశ్వతుడు, సర్వకాలములందు, సర్వదేశములందు స్థిరుడై యుండువాడు. ఆతని నుండి అఖండ ధర్మతేజము వెలువడును. అది ఒక కాలమునకు జెంది ఒక కాలమునకు జెందక, ఒక దేశమునకు జెంది ఒక దేశమునకు జెందక యుండునని చెప్పుటకు వలనుపడదు. ధర్మము అనశ్వరము; శాశ్వతము; విశ్వజనీనము; కాన సనాతనము. 'సనాతన' మను పదము దాని నిజార్థమున ధర్మముతో జేర్పబడుట సమంజసము. 'సనాతన' పదము ధర్మముయొక్క స్వభావమును తెలుపును. సూర్యునియొక్క యేక ప్రకాశమె దశదిశల ప్రసరించినను, వివిధ ప్రదేశముల వివిధ కాంతులతో గన్పట్టును. ఎర్రని-చోట్ల ఎర్రగాను, పచ్చని చోట్ల పచ్చగాను, నల్లని-చోట్ల నల్లగాను, ఇటుల నెచ్చటెచ్చట నేయేరంగు లుండునో ఆయా రంగులతో కనబడును. సూర్యరశ్మియందు వివిధ వర్ణములు గలవు. ఏ వర్ణము గలిగియున్న వస్తువు సూర్యరశ్మి యందును ఆ వర్ణమునె వ్యక్తపరుప గలుగును. ధర్మము ఒక్కటియె యయినను భిన్నదేశీయులందు భిన్న రూపముల వికాసము నొందును. [illegible]మునందలి వివిధ లక్షణములు ఎంతగా గ్రహించినను ఒక్కొక్క దేశము వానిలో నే కొన్నిటినో ప్రధానముగ ప్రదర్శించుచు తన యందు ఆవిర్భవించు ధర్మము అన్యదేశ ధర్మములనుండి వేరుపరచును. ఈ ధర్మభేదములును మానవ ముఖవర్చస్సు నందలి భేదములవలె చిత్రవిచిత్రములు గను అంతులేనివి గను నుండి ఈశ్వరుని యనంత మహిమను చాటును. హిందూదేశమున వికసించుచు వచ్చిన ధర్మము హిందూధర్మము అను జాతీయనామమున వ్యవహరింప దగును. 'హిందూ' పదము ధర్మముయొక్క స్వరూపమును సూచించును. మహాత్మా గాంధి చెప్పిన యర్థమున ప్రతి హిందూ దేశస్థుడు తన మతము సనాతన హిందూ ధర్మమని చెప్పుట కేమి యభ్యంతర ముండును?

## అధికారము.

కాని గాంధి మహాత్మునికి గాని యింకెవ్వరికి గాని తనకు తోచిన యర్థము సనాతన హిందూధర్మమున కొసంగుట కేమి యధికారము గలదనియు, ప్రకృతము సామాన్యజను లేయర్థమున వ్యవహరించుచున్నారో ఆ యర్థమునసె దానిని వాడుట విధాయకము కాదా యనియు ప్రశ్న పుట్టుచున్నది. భిన్నములయినవి ఒకదానినుండి యొకటి వేరుపరచి గుర్తించుటకు పేరు లుద్దేశింప బడినవి. ఒక పేరున ఒకటి పిలువబడు నప్పుడు ఆ పేరె యింకొకదానికి కూడ పెట్ట బడిన యెడల, ఆ రెంటిని ప్రత్యేకపరచి గుర్తించుట కష్టము. భిన్నములయిన వానిని సూచించుటకు భిన్న నామము లుండుట యావశ్యకమె. కాని యింకొక విషయ మాలోచింప వలసి యున్నది. కవీశ్వరుడు ఎప్పుడో ఏ యర్థముతోనో పద్యము చెప్పెను. తరువాత దానిని పలువురు పఠించుచు పలు వ్యాఖ్యానములు చేయుదురు, కవీశ్వరుని భావము ఇది సిద్ధమని చెప్పుటకు ఎవరికిని సాధ్యముగాదు. కాని ఎవరి బుద్ధి సూక్ష్మతనుబట్టి వారు పద్యమునకు వేరువేరు అర్థములు చెప్పుటకు అధికారము గలిగియున్నారు. 'సనాతన హిందూ ధర్మము' ఒక మహా పద్యకావ్యము. అది యే నాడో ప్రారంభమాయెను. భక్తుడు తరువాత భక్తుడు అందు వివిధ ప్రకరణముల రచించెను. రచనలతో పాటు వ్యాఖ్యలును బయలుదేరి అవి యనేకార్థముల

తో గ్రహింపబడు చుండెను. ఇది వరకు శంకరుడు, రామానుజుడు, మధ్వుడు, రామమోహనుడు, దయానందుడు, వివేకానందుడు మొదలగు వారు తమ భాష్యములు ప్రకటించిరి. నేడు గాంధి మహాత్ముడు తన భాష్యము ప్రకటించెను. భాష్య రచనకు అందరికి అధికారము కలదు.

## సమన్వయ భాష్యము.

భాష్యకారులు ముఖ్యముగ రెండు విధములుగ నుందురు. కావ్యమునందలి అన్ని భాగములందు, అన్నివాక్యములందు సమన్వయము గల యేకభావము ఇమిడియుండును. కొందరు భిన్నభాగములలో నుండు భావములను అన్వయింపజాలక యేకొన్ని భాగములలోనో తమకు స్ఫురించు భావమును మిగిలిన భాగములందును మాటలను విపరీతముగ విరిచి శ్రమపడి తీయుదురు. అదియు వీలుగానప్పుడు, ఆ భాగములను దిగమ్రింగుదురు. ఆ విపరీత వ్యాఖ్యయు, ఆ దిగమ్రింగుటయు ఎల్లరకి గోచరించుచునే యుండును. వీరు ఒక విధమయిన భాష్యకారులు. కొందరు అన్నిభాగములలోను, అన్ని యంతర్భాగములలోను సులభముగ సహజముగ సమన్వయము చేయదగిన భావమును గ్రహించి యటుల వ్యక్త పరతురు. ఈ రెండవ రకపు సమన్వయ భాష్యకారులె సరియయిన భాష్యకారులని పరిగణింప బడుదురు. కాని సమన్వయ భాష్య రచన యుదార స్వభావులకె, సమగ్రమును సూక్ష్మమునైన దృష్టిగల వారికె సాధ్యము. ధర్మ ప్రబంధమునకు గల భాష్యకారులలోను ఈ రెండు తెగల వారు గలరు. ధర్మ ప్రబంధ మన కేవల ధర్మశాస్త్రములె యని గాక వేని ద్వారమున ధర్మము ఆవిర్భూతమయ్యెనో, ఆ గ్రంధములు, అనుష్ఠానములు, ఆచారములు, అన్నియు నని యెరుంగ వలయును. ధర్మ భాష్యకారులలోను సమన్వయ భాష్యకారులె శ్రేష్ఠతరులని వేరుగ చెప్పనక్కరలేదు. ఈ కాలమున మన దేశమునం దింతవరకు ధర్మ సమన్వయకారు లని రామమోహనుడు, కేశవచంద్రుడు, వివేకానందుడు ప్రఖ్యాతిగాంచిరి. మహాత్మా గాంధియు నీ ధర్మసమన్వయ కారుల తెగలోనె చేర్పదగియున్నాడు. సమన్వయ కారుల స్థితి చిత్రము. విరుద్ధములుగ గాన్పించు భావములను సమన్వయ పరతురు; అన్ని భిన్నపక్షములను ఏక ముఖమునకు దెత్తురు. వారు దేనికిని జెందినట్లుండరు; అన్నిటికి జెందినట్లును ఉందురు. ఈవిషయము రామమోహనాదుల యెడ నెట్లు సత్యమయ్యెనో నేడు గాంధి మహాత్ముని యెడను సత్యముగ నున్నది. సంస్కర్తలు సంస్కర్త యని, పూర్వాచారపరాయణులు పూర్వాచార పరాయణుడని, హిందువులు హిందూధర్మావలంబకుడని, మహమ్మదీయులు మహమ్మదీయ మత రక్షకుడని, క్రైస్తవులు అపర క్రైస్తు డని గాంధి మహాత్ముని గీర్తించుచున్నారు. ఇది సకల భావములు సేకరించి సమన్వయించు మహా పురుషులకు లభించు నుత్తమ పదవియని గమనింపని వారు కొన్ని యపోహలు పడుటలో నాశ్చర్యము లేదు. ప్రచలిత విశ్వాసములు నావి కావని అతడు స్పష్టముగ చెప్పుచున్నాడు. వేద కాలమున నేటి ఆచారముల యొక్క మూలములు చూడనగును. మానవునియందు పశుత్వము గలదు, దేవత్వము ము గలదు. దేవ ప్రకృతినుండి ధర్మములు, ధర్మాచారములు పుట్టును. పశు స్వభావము వాని నెప్పటికప్పు డావరించుచు మూఢముగ, భయంకరముగ, వికృతముగ మార్చును. ప్రతి సత్యమునకు, ప్రతి సదాచారమునకు ఈ ముప్పు గలదు. మత సాంఘికాచారములు ఆరంభమునందు మంచి యుద్దేశములతోనె ఆరంభమై రానురాను కలుషితము లగును. కల్మషమును విడిచి యందలి సత్యమును గ్రహించి పెంపొందించుట మన కర్తవ్యము. గాంధి మహాత్ముడు ప్రచలితాచారములను గైకొనుచున్నాడు. కాని యే యర్థమున గైకొనుచున్నాడు? ప్రచలితార్థమున గాక వైదికార్థమున గైకొనుచున్నాడు. ఇది గ్రహించిననో సంస్కర్తలు, పూర్వాచార పరాయణులు, ఎల్లరు ఆతనిని సరిగా అర్థము చేసికొనగలరు.

## ఆస్తిక్యము.

ధర్మమునకు మూలము ఈశ్వరుడు. ఈశ్వరుడున్నాడని, ఆతని నుండి ప్రకృతియు మానవాత్మయు నుద్భవిల్లి వర్ధిల్లుచున్నవని, ప్రతి ధర్మావలంబకుడును విశ్వసించును. ఈశ్వరాంశ సంభూత మగుటచే మానవాత్మకు నాశము లేదు. మృత్యువన్న మరియొక జన్మమునకు మార్గమె ప్రకృతి ద్వారమున, జీవకోటి ద్వారమున, ఈశ్వరుడు అవతరించుచున్నాడు. సృష్టిలోని

వస్తువు ఈశ్వరావతారము ; ప్రతి జీవియు ఈశ్వరావతారము. ఏ వస్తువునందు, ఏ పురుషునందు ఈశ్వరాంశ విశేషముగ ప్రకాశించునో ఆ వస్తువు, ఆ పురుషుడు ఈశ్వరావతారములని విశేష రూపముగ పొగడ్త గాంచును. విశేష రూపమున ఈశ్వర మహిమ ప్రకటించు మహాత్ములు ప్రత్యేకముగ ఈశ్వరోద్దేశముల నెరవేర్తురు. వారి మూలమున ధర్మసంస్థాపన యగును; ధర్మసూత్రములు ప్రకటితము లగును ; సంస్కరణ విధానము నడపబడును. ఆ ధర్మాత్ముల ప్రయత్నముల వలననె మానవాభివృద్ధి సంఘటిల్లును. వారి జీవితమె, సర్వమానవ చరిత్రయందు ప్రతిఫలించును. అవతార పురుషుల యందు, వారి రచనలయందు, మానవ కోటికి భక్తిపూర్వక మగు విశ్వాసము కుదురును. వేదములు, ఉపనిషత్తులు, పురాణములు, హిందూ శాస్త్రములని చెప్పబడు అన్ని గ్రంథములు మన దేశములోని మహా పురుషులచే మన పరిస్థితులకు తగినటుల రచియింపబడినవి. వాని ననుసరించి మన ధర్మజీవనము వృద్ధి నొందించుకొనుట స్వాభావికము. ఇతర దేశములందలి ప్రవక్తలు, వారి యుపదేశములు మనము గౌరవించుటకు, స్వీకరించుటకు తగియుండుటలో సంశయము లేదు. సత్యము ఏ ప్రవక్తచేగాని, ఏ గ్రంథమునందు గాని చెప్పబడినను గ్రహింప నగును. కాని మన బుద్ధికి, లేక మనస్సాక్షికి ప్రతికూలముగ నుండు దేనిని ఎట్టి మహనీయుడు బోధించినను స్వీకరింప జాలము. శాస్త్రము మన పూర్వీకుల ఈశ్వరానుభవము. మనస్సాక్షి లేక బుద్ధి మనయందు ఇప్పుడు వెలుగుచున్న ఈశ్వర తేజము. శాస్త్రమునకును మనస్సాక్షికిని సంబంధము గలదు ; సమన్వయము గలదు. రామమోహనుడు ఆ సమన్వయము గోరెను. నేడు మహాత్మా గాంధియు దానినె ప్రతిపాదించు చున్నాడు.

## ఉపాసన.

మానవాత్మ ఈశ్వరుని ఉపాసింపక యుండజాలదు. సృష్టిజాల మంతయు ఈశ్వరు నుపాసించుచుండ, మానవుడు మాత్రము ఉపాసన సలుపకుండునా? జడ పదార్థములు, జంతువులు అంధప్రాయముగ సలుపు ఉపాసనను మానవుడు బుద్ధిపూర్వకముగ చేయును. ఈశ్వర దర్శనము గాని వారికట్టి యీశ్వరోపాసన సాధ్యము గాదు. సృష్టిలోని ప్రతి వస్తువునందు, ప్రతి వృక్షమునందు, ప్రతి జంతువునందు, ప్రతి మానవునియందు ఈశ్వరు డున్నాడు; ప్రత్యక్ష మగుచున్నాడు. భూతములను, వృక్షలతాదులను, జంతుజాలమును, మాతాపితలను, మహా పురుషులను జూచినప్పుడు, మానవుడు ఈశ్వర దర్శనము బడసి నమస్కరించును, స్తుతించును, పూజించును. ఉపాసన మానవుని ప్రారంభ దశయందును, పరిపక్వావస్థయందును కానబడును. వేదకాలమునందు జనులు భూతములను జూచి యుపాసన సలిపిరి. అట్లుపాసన సలుపువారి కీశ్వరుడు అస్పష్టముగ దర్శనమగు చున్నాడనియు, వారు భూతముల నుపాసించుచున్నారని చెప్ప వీలులేదనియు, కేశవచంద్రుడు స్పష్టీకరించెను. మహాభక్తుడు, మోసెసు మండుచున్న పొదను జూచి నమస్కరించెను. మహాత్ముడు, జీసస్ తన శిరముపై పరిభ్రమణము సలుపుచున్న పావురమును గాంచి యీశ్వర స్తోత్రము చేసెను. వారు పొదను జూచినను, పావురమును జూచినను ఈశ్వరునె స్పష్టముగ దర్శించిరని కేశవచంద్రుడు వ్యాఖ్య జేసెను. వస్తు దర్శనమునందు ఈశ్వరదర్శనము కలుగుచున్నది. వస్తువు కేవలము సాధనము; ఉపాస్యము గాదు. రామమోహనుడు, దేవేంద్రనాథుడు గాయిత్రి ఉపాసకులు; ఉపాసనయందు సూర్యుని సాధనముగ గైకొనిరి. కేశవచంద్రుడు అగ్ని ఉపాసకుడు; ఉపాసనయందు అగ్నిని సాధనముగ గైకొనెను. భూతములు, గోళములు, పశు పక్ష్యాదులు మున్నగునవియె గాక తల్లిదండ్రులును గురువులును ఉపాసనయందు సాధనభూతు లగుదురు. మహా పురుషోపాసకులు ఉపాసనయందు మహా పురుషులను సాధన భూతులుగ గైకొందురు. ఈ తీరున గుళ్ళు, విగ్రహములు, చిత్తరువులు ఇతర చిహ్నములు ఉపాసనయందు సాధనములుగ గైకొనబడును. ఇది మానవ ప్రకృతియందు సహజముగ గానబడునది. ఇది విగ్రహారాధనయా? అయినచో, గాంధి మహాత్ముని వలె అందరును విగ్రహారాధన పరులె. ఇట్టిది విగ్రహారాధన గాదని కేశవచంద్రుడు నుడివెను. ఆచారవశమున జనులకు అంధత్వ మేర్పడును; ఈశ్వరుని యొక్క స్పష్టదర్శనము గాని, అస్పష్ట దర్శనము గాని ఏదియు నుండదు. సాధనమె యుపాస్యముగ వ్యవహరింప బడును. ప్రతి సదాచారములోనికి స్వార్థపరత్వము ప్రవేశించి ఆడంబరమును మోసమును పెంచును. ప్రకృత దేవాలయములందు సామాన్యముగ జరుగునది విగ్రహారాధనయె. విగ్రహములకు కృత్రిమ శక్తు-

కల్పించి జనుల భ్రమింపజేసి వానిని వానికె బద్ధులగునట్లు గావించు ప్రయత్నములు గలవు ఇవి గర్హ్యములు, త్యాజ్యములు. విగ్రహములు సాధనములు మాత్రమె యని చెప్పి గాంధి మహాత్ముడు వీని నామోదింప డనుట నిశ్చయము. బలులు, వేశ్యానృత్యములు ఆతడు నిరసించెను.

---

గాంధి మహాత్ముని మత విశ్వాసముల సందర్భముగా రాబోవు సంచికలోను నింకి కొంత వ్రాసెదము.

---

# జాన్సన్ గారి ప్రసంగము.

—:o:—

కాకినాడకు పుస్సి ఫూట్ జాన్సన్ గారు ఈ నెల 25 వ తేదిన వచ్చిరి. మునిసిపలు కౌన్సిలువారు సన్మానపత్రము చదివిరి. జాన్సనుగా రిచ్చిన ప్రసంగ సారాంశము ,,రవి'' పత్రికనుండి యెత్తి యీక్రింద పొందుపరచుచున్నాము. మన దేశ పరిస్థితుల నెఱుకొనకుండ జాన్సన్ గారు ప్రసంగము సలుపుట చోద్యముగా నుండెను.

"అమెరికా దేశము కని పెట్టబడక పూర్వమే అనగా రెండు వేల సంవత్సరముల నుండి మీ దేశ మతము మద్యపానమును ఖండించుచు బోధించెను మద్యము దుర్వ్యాపారసహిత మయినదని మీ రెరుగుదురు. మత్తుగల మద్యపానము చెడ్డదగునెడల నే దొరతనమైనను దానిని నుద్ధరింపజేయుట చెడ్డది. ప్రజలెంత త్రాగెదరో అంత బాధ వాటిల్లును. మే మేబది యేండ్లపాటు ఈ దుర్వ్యసనమును దునుమ యత్నించితిమి. దాని దునుమ యత్నించు నెడ ఆపని నే ఆపివేయవలయును. దృష్టాంతముగా 1895—96 లలో స్పెయినువారితో గల యుద్ధమున క్యూబాదీవినుండి వచ్చినవారికి పసుపుజ్వర మనునది తగులుకొని దానికి ప్రజ లాహుతు లగుచుండిరి. ఆ దీవిని జయించి రోగకారణము తీసివేసిన తరువాత రోగ మడుగంటెను. అలాగున త్రాగుడుకు కారణము తీసి వేయబడు నెడ దానివలని దుర్వ్యసనములు దూరమగును. మా దేశములో ప్రజలు త్రాగుబోతులై యుండుటవలన దొంగతనములకు కన్నములకు నానా బాధలకు తక్కువ లేకుండెను. దేశ చట్టముల ప్రకారము లైసెన్సుదారులు తమకు అమ్ముటకు హక్కున్నదని వాదన లాడుచుండిరి. కావున తిరిగి శాసనసభలకు యెన్నికలు జరిగినప్పుడు క్రొత్త సభ్యులు నిషేధచట్టములను ప్రవేశపెట్టుటచే 12000 నగరములలోను పట్టణములలోను సారా యంగళ్ళు యెత్తివేయబడెను. 1918 సం॥ ప్రతి 48 దింట 30 యంగళ్ళవరకు మూయబడెను. ఒకడు మాటలు చెప్పుటచేత గాక కార్యము సాధించుటచేతనే కష్టములు జయించగలడు.

మా దేశమున మధునిషేధ మారంభించకముందు త్రాగుడుచే నేరములు చేసిన వారి కొరకు జయిళ్ళు, జాగ్రత తీసుకొనే గృహములు మున్నగునవి 3000 వరకు నుండెను; అందు బర్మింగామునలో లక్ష డాలర్లు పెట్టికట్టిన కార్ఖానా యొకటి యుండెను; వారాంత పురమున దాదాపు త్రాగుబోతులే 6000 మంది వరకు ఖయిదులో నుండుచు వచ్చిరి. ఇప్పుడు నిషేధ మారంభమయిన తరువాత మధుపానము తగ్గి, నేరములు తక్కువై బందిఖానాలు, పాఠశాలలు సత్రములు మొదలయిన వానికిక్రింద నుపయోగమగుచున్నవి. మధుపాననిషేధముచే 37 జయిళ్ళు మూసివేయబడినవని యిండియానా గవర్నరుగారు వ్రాసిరి. ఒకటిన్నర సంవత్సరములలో సగముకన్న నెక్కువ దుకాణములు మూయబడెనని మెషిగాన్ గవర్నరుగారు వ్రాసిరి. (ఈలాగు చెప్పి ఆయుత్తరములు బల్లమీద నుంచిరి.) లూయిన్ విల్, ఫిలడెల్ఫియా, మొదలగు పురములలో కూడ చాలా తగ్గిపోయెను. ప్రస్తుతపు యునైటెడుస్టేట్సు దేశముయొక్క అధ్యక్షుడు మధునిషేధవాది. ఆయన ముందటివారికన్న 70 లక్షల మందికి అధికమగు మధునిషేధకుల చేత నెన్నుకొనబడిరి. ఈ లోకములో మన మెందుకున్నాము? ఈ జీవితము క్షణభంగురము; మన మేమియు లోకమునకు దీసికొని రాలేదు. ఏమియు దీసికొనిపోము.

చీకటినుండి వెలుగులోనికి వచ్చి కొద్ది తడవ వచ్చుటనుండి తిరిగి యంధకారములోనికి ఎగిరిపోయే పక్షులవలె నున్నాము. మన జీవితోన్నతమార్గము బలహీనులకై కొంచెము సునుపుగాను సౌఖ్యముగాను జేయుటకు బ్రయత్నించుదము గాక; మీరును ప్రయత్నించుదురేని ఫలితము గాంచెదరు."

---

## శ్రీ బలి పృథివి దాన మహోత్సవము:—

,, ప్రాచీన భారతీయులారా! సత్యవచన పాలనకొరకు అఖండదీక్ష వహించి, ముందుకు తమ జాతీయుల అధోగతిని, శ్రీ శుక్రాచార్యులవారు తెలుపుచుండినను లక్ష్యపెట్టక సత్యాశ్రయుడై సర్వస్వము దానము చేసి, తుదకు తమ ప్రాణము సహితము నర్పించి దిగంతకీర్తిధాముడైన శ్రీ బలిచక్రవర్తి దాన మహోత్సవము ఆగామి (౩౦–౧౦–౨౧) తేదిన ప్రతి ఆది హిందువుడు గావించుట పరమకర్తవ్యమని భావించి తమ పూర్వజుల యశోగానము చేయుటకు ప్రార్థించుచున్నాడను.

(సూచన) దక్షిణదేశ ఆదిమాంధ్ర, ఆదిద్రావిడ నాయకులు అచ్చటచ్చట సభలు గావించి శ్రీ వారి పవిత్రజీవనము వెల్లడించి స్వజాతీయులను ప్రోత్సాహ మొనరించి జాత్యోద్ధారణమునకు మేలు కొలుపుదురు గాక." అని (ఆదిహిందూ సేవాసమితి) జాతీయ సేవకుడ, భాగ్యరెడ్డి వర్మ గారు వ్రాయుచున్నారు.

---

## క్షయరోగము:—

'లోకమంతటా చనిపోవుచున్న మనుష్యులందరిలోను ఏడవపాలు మంది ఈ రోగమువల్లనే చనిపోవుచున్నారు. మన దేశములో చనిపోవుచున్న ప్రతి ౧౦ మందిలోను కనీసము ఒకడు వంతున మనవాళ్లు ఈ రోగము మూలముననే చనిపోవుచున్నారు.'

---

## పుస్సీ ఫూట్ జాన్సన్.

—:o:—

సీ. "ప్రొహిబిషన్" ని వ్రాయుట విధియను నంతటి
చలియుండు దేశాన జననమొంది
సారాయి లేకున్న సాగదు జీవనం
బనునట్టి దొరజాతి నవతరించి
మద్యంబు వంటిది మఱియొండు లేదని
మురిసెడి చోటునఁ బుట్టి పెరిఁగి
"పోర్టువైను" ను మెచ్చి బుడ్లకొలఁదిఁ ద్రావు
జన మధ్య మందునఁ జదువు నేర్చి

గీ. యహరా! మద్యపాన నిషేధ మత్యవసర
మంచుఁ దలఁచి, తలఁచినట్లు లాచరించి
యెల్ల దేశములో తప్పక "యెండిపోవఁ"
బలువిధంబులఁ దానెప్డుఁ బాటుపడెడి
పుస్సిఫూట్జాన్సనాఖ్యునిఁ బొగడఁ దరమె?

సీ. భారతీయుల కుపకారియౌటను "హ్యూమును"
నెంతగనో గౌరవించినాము
విఖ్యాతయశుఁడైన "వెడ్డర్బరను" దొర
నెంతగనో గౌరవించినాము
సతతంబు మనకు మేల్సలుపఁ బూనిన "న్యూటు"
నెంతగనో గౌరవించినాము
మన కెప్డు సాహాయ్య మొనరించు "ఆండ్రూసు"
నెంతగనో గౌరవించినాము

గీ. మన యదృష్టవశమున "జాన్సను" ఘనుండు
తగిన సమయాన వచ్చె మద్యమున కరిఁగఁ
ద్రాగుఁబోతు దొరలకుఁ గ్రోధంబు గలుగు
ననెడి భయ మించుకయు లేక; యతనిఁ గూడ
గౌరవింతము మనసారఁ గాకినాడ.

సీ. తెల్లవారైనను నల్లవారైనను
మంచి యభ్యాసము ల్గాంచవలదె
ధనవంతులైనను ధనహీనులైనను
ధర్మావలంబులై తనరవలదె
కుంటివారైనను గ్రుడ్డివారైనను
పరిశుద్ధ హృదయులై పరఁగవలదె
మగవారలైనను, మగువలె యైనను
నీతిని బాటించి నెగడవలదె

గీ. సత్ప్రవర్తన కంటెఁ బ్రశస్తమైన
భాగ్యమేదియు లేదు భూవలయమందుఁ
గాన, నదియవలంబించి మానవాళి
కందరకు బోధసేయు ధన్యచరితుండె
మాననీయుండు గాకున్న మఱెవఁడగును?

సీ. పూనిన సత్కార్యమును వీడఁజాలక
గట్టిగాఁ బోరాడు ఘనుఁడు వాఁడుఁ,
దనయోగ్య భావంబు లందరకును దెల్ప
దేశంబునంతటఁ దిరుగువాఁడు
గర్వంబుఁ గోపంబుఁ గాసంత యెఱుఁగక
యతి హృద్యముగ మాటలాడువాఁడుఁ,
దనవారుఁ బెఱవారు ననుభేద మెంచక
సకల జాతుల సేవ సలుపువాఁడు

గీ. నైన జాన్సను మహనీయు నాదరించు,
నట్టిభాగ్య మబ్బెమనకు; హర్షమయ్యె;
నతని కెల్ల శుభంబులు నబ్బుఁగాక,
యనుచు సర్వేశుఁ బ్రార్థింత మార్యులార.

సీ. మతి నీతులఁ జెఱచు మద్యపానాదుల
మాన్పించి దేశంబు మనుపవయ్య
దేశాభివృద్ధికి దివ్యసాధనమైన
యైకమత్యముఁ గూర్చి యేలవయ్య
స్వమత స్వదేశ సేవనలుగా నొనరించి
భారతీయులను గాపాడవయ్య
"జాన్సను" వంటి ప్రశస్త చరిత్రులు
శ్వేతజాతిఁ బ్రబలఁ జేయవయ్య

గీ. యవనినున్న యధర్మము నణఁపవయ్య
సజ్జనుల కెల్ల సాయంబు సలుపవయ్య
భరత దేశానకు "స్వరాజ్య" భాగ్యము దయ
సేయవయ్య మా మనవిని జిత్తగించి,
సకల గుణధామ! లోకైక సార్వభౌమ!

జనమంచి సీతారామస్వామి,
దేశసేవాగ్రంథమాలారచయిత.


---

## గ్రంథాలయ స్థాపన.

—ooo—

౧౦-౧౦-౨౧ తేదిన ముదివేడు గ్రామమున "శ్రీదయానంద గ్రంథాలయ" మను పేర స్థాపితోత్సవము శ్రీయుతులగు గంగాధరాచారి, బి. సి. వెంకటరెడ్డి గారి యాజమాన్యమున ౨౦౦ మంది సభికులతో నగర సంకీర్తనము జరుపబడినది. జీవకారుణ్య బోధకులగు ఎస్. సుబ్బోజిరావు గారు బుద్ధదేవుని పరిశుద్ధ జీవితము హరికథా కాలక్షేపము జరిపిరి. "అహింసా" గీతముతో సభ ముగింపు కాబడెను, ఈశ్వరుఁడీ నూతన గ్రంథాలయ విద్యాభివృద్ధిని జేయును గాక.

పాపయ్య,
గౌరవ కార్యదర్శి.




# ఫౌంటెన్ కలము.

1. "బ్లాకు బర్డు" ఫౌంటెన్ పేనా, 12 ct బంగారు పాళీతో　　రు. 3- 0-0
2. "హార్డు నేరు".　,,　14 ct　,,　2- 8-0
3. "స్వాన్"　,,　14 ct బంగారు పాళీతో కలది. ప్రశస్తమైనది　5- 0-0
4. "వాటరుమెన్ ఐడియల్" ఫౌంటెన్ పేనా 14 క్యారట్లు బంగారు పాళీ కలది. మిక్కిలి నాణ్యము　7- 0-0
5. "ప్రిమియరు"　,,　14 ct బంగారు పాళీతో　,,　5- 0-0

కలములు వి. పి. గా పంపబడును. వ్రాయునపుడు, సన్నపుపాళీ కావలెనో, ముదుగుపాళీ కావలెనో వ్రాయవలయును. మేము మంచి కలములను చక్కగా పరిశోధించి చూచిన పిమ్మటనే పార్సిలు ద్వారా పంపుదుము. కావున, దూరమునందున్నవారు నమ్మకము కలిగి బంగీలద్వారా వారికి కావలసిన కలములు తెప్పించుకొనవచ్చును. వలయువారు ఈక్రింది అడ్రెసుకు వ్రాసికోవలెను.

యమ్. హెచ్. రావు అండు సన్సు, తపాలాపేట్టె నెం. **29**, కాకినాడ.

# కేసరి—రత్నత్రయము.

## లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు బుతుశూలలు, బహిష్ఠ కాకుండుట, అకాల బహిష్ఠి, మైల జాస్తిగాను, తక్కువగానుపోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికావాతము, కీళ్ళ నొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీ మర్మ వ్యాధులను కుదుర్చును. 24. ఔ రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

## అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి ముఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

## అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాత కొండ, మన్య సహస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగా కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల.
ఎగ్మోర్, మదరాసు.

# P. SUBBAROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

# పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళ సన్నిధి, తంజావూరు.


నరసిన వెంట్రుకలకు నలుపుకావడమునకు రంగు.

43. దీని సీసాతో కూడ చుట్టివచ్చియుండు డైరక్షనులో కనుపరచినట్లు వుపయోగించినట్లైతే నరసిన వెంట్రుకలను, చెంబడ వెంట్రుకలను నరసినందుకు మునుపు యుండిన నలుపురంగు కన్న అధికముగా పళపళప్పున్న కలుగజేసును, దీనిని వుపయోగించిన ముఖలక్షణమున్ను వశీకరమును కలిగేది గాకుండా ముసలివార్లు ఎవ్వనస్తులుగాను తోచబడునట్టి శక్తి గలిగినది.

దీని ఖరీదు సీసా 1 కి రూ 1-0-0.

1 మొదలు 6 సీసాలవరకు పంపను. వి. పి. కర్చులు అణాలు 8 ప్రత్యేకము.

శ్రేష్ఠమగు గోరోజనము:—తులము 1 కి ఆరు రూపాయలు కుంకుమ పువ్వు—తులము 1 కి పక రూపాయ. పచ్చకర్పూరము—తులము 1 కి రెండు రూపాయలు.

అతి ఉన్నతమైన పరిమళముగల అత్తర్ దినుసులు:—గోజా పుష్పము, మల్లెపుష్పము, జాజిపుష్పము, మొగలిపుష్పము, వెలగవేరు, మరువు, మొగలిపూవ్వు, హినాక్ మొదలయిన పుష్పముల యొక్క మొదల్ తరమైన అత్తర్ వగైరాలను తోలా 1 టికి వెల రూపాయ 1-8-0, వి. పి. చార్జి ప్రత్యేకము.

బొల్లికి మందు.

పైన పూయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి. పి. చార్జి 8 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధముల యొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

# అమృతాంజనము.

సుందరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్తక్యాలండరు

విక్రియమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0-4-0 వి. పి. ఖర్చులు సహా 0-6-0

వెంటనె వ్రాసుకొనవలయును.

| లామర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0-6-0 | డబ్బి 1 కి, 0-2-0 | సీసా 1 కి, 0-12-0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు,
బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బితో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు వేఱు.

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫ్రీరురోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మద్రాసు.

# వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులుగారి

అశోకవటి:—స్త్రీల దురవస్థలను తొలగించుటకు అమూల్యమయిన యౌషధము. ఋతు సంబంధమైన ముట్టునొప్పి మొదలగు నొప్పులను, రజోగర్భాశయములు అనేక కారణములచే చెడుటవలన నేర్పడిన వ్యాధుల నిది మొదలంట రూపుమాపును. వ్యాధి నివారణమైన పిదప గర్భాశయమునకు మంచి బలము నిచ్చి గర్భోత్పత్తియు సుఖప్రసవము ను దీని సేవవలన నేర్పడుచున్నది. వెల బుడ్డి 1 కి రు 0—14—0.

స్వర్ణవంగం:—శుక్ల నష్టములను, స్వప్నస్ఖలనములను, బోగొట్టుటలో సంజీవి వంటిది. మఱియు చిరకాలపు సెగరోగములను ధ్వంసము చేయును. 7 రోజుల మందు రు 4—0—0.

రక్తశోధక:—సవామేహములచేతను, రసదోషములచేతను, యింక ననేక కారణముల చేతను చెడిపోయిన రక్తమును శుభ్రపరచును. కురుపులు, చీడ, తామర, మేహపొడలు, మొదలగు చర్మదోషములను మేహవాత నొప్పులను నిర్మూలముజేయును. నోటిపూతలను, అపుడపుడు వచ్చు కండ కలకలను బోగొట్టును.

వెల బుడ్డి 1-కి రూ 3—0—0. ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము. క్యాటలాగు ఉచితము.

తంతి విలాసము. పండిత్ మదరాసు. ఆయుర్వేదాశ్రమం, 41, ఆచార్యప్ప వీధి, జి. టి. మదరాసు.



Reg. No. M. 1094.
The Dharma Sadhani, Cocanada.

Printed & Published at the Dharma Sadhani Press Cocanada, by the Editor, K. Hanumanta Rao.


To M. R. Ry. V. P. Rs. As.

Jayanti Gaganna garu B. A., L. T.,
Head Master, V. H. School,
Rajahmundry.